క్లుప్తంగా

నేడు 'మిట్స్'లో మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్

చిలుకూరు : మండల పరిధిలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ కేశవరెడ్డి శుక్రవారం తెలిపారు. మెగా ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ను సినర్జిమ్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 7మల్టీ నేషనల్ కంపెనీలు పాల్గొని 465విద్యార్థులకు ఉద్యోగాలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ డ్రైవ్‌లో అన్ని కళాశాలకు చెందిన ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : పట్టణంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (ఎన్‌ఏసీ) కేంద్రంలో ఉచితంగా కుట్టు శిక్షణ ఇచ్చేందుకు మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ట్రైనర్ కృష్ణవేణి శుక్రవారం తెలిపారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్, తెలంగాణ ప్రభుత్వ కార్మిక శాఖ వారి సహకారంతో భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలిలో లేబర్‌కార్డ్ కలిగి ఉన్న మహిళలకు మూడు నెలల పాటు కుట్టు మిషన్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఈ శిక్షణకు 18నుంచి 35ఏళ్లలోపు వయస్సు ఉన్న వారు అర్హులని, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టు మిషన్‌తో పాటు, న్యాక్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గలవారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు. పూర్తి వివరాలకు 99084 09884ను సంప్రదించాలన్నారు.

మోతె తహసీల్దార్‌గా శ్రీధర్



మోతె : మండల తహసీల్దార్‌గా శ్రీధర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆర్డీఓ కార్యాలయలంలో డీఏఓగా విధులు నిర్వర్తిస్తూ మండలానికి బదిలీపై వచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండల ప్రజలకు, సిబ్బందికి అందుబాటులో ఉంటూ బాధ్యతగా పనిచేస్తానన్నారు.

మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



మార్కెట్ కమిటీ చైర్మన్ దంపతులను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

నడిగూడెం : కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన ఏపూరి తిరుపతమ్మ – సుధీర్ దంపతులను శుక్రవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నూనె నాగన్న, సభ్యులు భవిరిశెట్టి వెంకటరత్నం, రేపాల పురుషోత్తం, చెన్నూరి వెంకటేశ్వర్లు, ఎంవీ.రమణారావు, వందనపు మోహన్‌రావు, దయాకర్, కృష్ణమూర్తి, సూరిబాబు, కేవీఎస్ గుప్త, గజ్జి అప్పారావు, భువనగిరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నాగేశ్వరరావుకు సన్మానం



నాగేశ్వరరావును సన్మానిస్తున్న మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి

హుజూర్‌నగర్ : మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వరరావును శుక్రవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి సన్మానించారు. ఇటీవల వారి పదవీకాలం ముగియడంతో ప్రజాప్రతినిధులను వారు ఘనంగా సన్మానించారు.

ముగిసిన వేలం పాట



వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

నేరేడుచర్ల : ఈనెల 26న జరిగే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని సోమప్ప దేవాలయం వద్ద లడ్డూ, కొబ్బరి కాయలు విక్రయించేందుకుగాను ఆలయ పర్యవేక్షణ అధికారి ఎన్.శంబిరెడ్డి, దేవదాయ, ధర్మదాయ శాఖ మేనేజర్ మృత్యుంజయశాస్త్రీ ఆధ్వర్యంలో శుక్రవారం వేలం పాట నిర్వహించారు. లడ్డూల విక్రయానికి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి రూ.85వేలకు పాటను కై వసం చేసుకోగా, కొబ్బరికాయల విక్రయానికి సీహెచ్ ఉపేందర్ రూ.లక్ష 5వేలకు కై వసం చేసుకున్నారు. మొత్తం రూ.లక్ష 90వేల వరకు వేలం పలికింది. ఈ వేలంలో ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, వైస్ చైర్మన్ పి.లక్ష్మయ్య, డైరెక్టర్లు పెండెం సైదులు, పగిడి మల్సూర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొణతం చినవెంకట్‌రెడ్డి, నాయకులు రహీం, ప్రవీణ్ అజయ్, సంజీవరెడ్డి, కృష్ణారావు, వెంకయ్య, సైదయ్య, గోవర్ధన్, రవి, భుజంగరావు, అజిత్, కరుణాకర్, మన్నయ్య, శ్రీను, రంగప్ప, సత్తార్, లక్ష్మణ్, యశ్వంత్, సురేష్ తదితరులున్నారు.

అన్నదాతల ఆందోళన

- నాటువేసిన నెలరోజుల్లోనే పొట్టదశకు చేరుతున్న వరి
- పాలకవీడు మండలంలో వందలాది ఎకరాల్లో ఇదే పరిస్థితి
- నాసిరక విత్తనమా .. వాతావరణ మార్పా తెలియక అయోమయంలో రైతులు



పాలకవీడులో నెల రోజులకే అంకురం ఏర్పడిన వరిపొలం

పాలకవీడు : మంచి పంటలు దిగుబడులు రావాలంటే విత్తన ఎంపిక కీలకం. సాగుకు సిద్ధమయ్యే ప్రతీ రైతూ ఏరి కోరి ఏరకం విత్తనం, పంట కాలం, గుణగణాలు, చీడపీడలు, దిగుబడి గురించి తెలుసుకుని మంచి విత్తనాలను ఎంపిక చేసుకుంటాడు. అలాంటి విత్తనం నాటిన నెల రోజులకే పొట్టదశకు చేరడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో మండలంలోని అధికంగా వరిపంటను సాగుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో వరినాట్లు వేసిన నెల రోజుల్లోనే పంట పొట్టదశకు చేరడం, అంకురం (వెన్ను) ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం వరి సాగు చేయాలని, అదే విధంగా బోనస్ చెల్లిస్తామని చెప్పడంతో రైతాంగం ఎక్కువగా సన్న రకం సాగు వైపుకు మొగ్గుచూపారు. దీంతో రైతులు గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలోని విత్తన తయారీ కేంద్రం నుంచి తక్కువ ధరకు కావేరి చింటు వరిరకం విత్తనాలు కొనుగోలు చేసి వందల ఎకరాల్లో నాట్లు వేశారు. తెచ్చిన విత్తనాలను నవంబరు 15నుంచి 20 మధ్య నార్లు పోశారు. డిసెంబరు 15నుంచి 20 మధ్య నాట్లు పూర్తి చేశారు. నాటిన నెల రోజులకే వరి పిలకలు పొట్టదశకు చేరడం, కంకులు ఏర్పడడం చూసి రైతులు ఆందోళనకు గురయ్యారు. నాసిరకం విత్తనాలు కావడమే పరిస్థితికి కారణంగా గుర్తించారు. మండలంలోని పాలకవీడు, సజ్జాపురం, నాగిరెడ్డిగూడెం తదితర గ్రామాల్లో నాటిన నెల రోజులకే పొట్టకు రావడం రైతులను కలవర పెడుతుంది. నాసిరకం విత్తనాలు అంటగట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో దిగుబడిపై ఆశలు వదులుకోవాల్సిందేనని ఆందోళన చెందుతున్నారు. నాసి రకం విత్తనాలా లేక వాతావరణ మార్పులా తెలియని స్థితిలో రైతులు సందిగ్ధంలో పడ్డారు. వ్యవసాయశాఖ అధికారులు పర్యవేక్షించి రైతుల్లో నెలకొన్న భయాన్ని నివృత్తి చేయాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

దిగుబడి రాక నష్టపోతామనిపిస్తుంది

తక్కువ ధరకు విత్తనాలు వస్తున్నాయని గడ్డిపల్లి నుంచి వరి విత్తనాలు తీసుకొచ్చా. పది ఎకరాలకు పైగా డిసెంబర్ నెలలో నాటు వేశా, జనవరి నెలలో పొట్టకు వచ్చింది. విత్తనాల లోపమే దీనికి కారణం. చాలా పిలకలు పొట్ట, కంకులు ఏర్పడ్డాయి. ధాన్యం దిగుబడి రాక నష్టపోతామనిపిస్తుంది.

– మహేందర్‌రెడ్డి, పాలకవీడు, రైతు

విత్తన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

నాసిరకం వరి విత్తనాలు అమ్మిన గడ్డిపల్లి విత్తన కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి. మా భూముల్లో ఏటా 40బస్తాలు పండే పొలాలు. యాసంగిలో నాటిన నెల రోజులకే పొట్టకు రావడం చూస్తే 20బస్తాల దిగుబడి కూడా రాని పరిస్థితి కనబడుతుంది. విత్తనం అమ్మిన యాజమాన్యం నష్టపరిహారం చెల్లించాలి. వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించాలి. మాకు న్యాయం చేయాలి.

– సతీష్, పాలకవీడు, రైతు

ముందస్తు వరిసాగుతోనే పొలాలు ఈత

కోదాడరూరల్ : ముందస్తు వరిసాగుతోనే పొలాలు ఈతకు వస్తున్నాయని ఏడీఏ యల్లయ్య, గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త కిరణ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రెడ్లకుంట, కూచిపూడిలో సాగు చేస్తున్న వరిపొలాలను వారు పరిశీలించి మాట్లాడారు. యాసంగి వరిసాగు కోసం సన్నరకం నారును నవంబర్ 15నుంచి డిసెంబర్ 20వరకు పెంచుకొని తర్వాత నాటు వేసుకోవాల్సి ఉంటుంది. సిఫారసు చేసిన సమయానికంటే ముందు నార్లు పోసుకోవడంతో పిలక దశలో చలి తీవ్రతతో పైరు సరిగ్గా ఎదగగా తల్లికర్ర ఈతకు వస్తుందని అదే విధంగా 40 రోజులు దాటిన తర్వాత కూడా ఈ విధంగా ఉంటుందని తెలిపారు. వ్యవసాధికారుల సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టి పంట దిగుబడి పెంచుకోవాలని సూచించారు. వారి వెంట ఏఓ పాలెం రజిని, రైతులు నిరంజన్, శ్రీనివాసులు, మధు తదితరులు ఉన్నారు.

వరిపంట పరిశీలన

మునగాల : మండలంలోని వెంకట్రాంపురం గ్రామానికి చెందిన రేగంటి అరవింద్‌కు చెందిన ఏడు ఎకరాల వరిపైరును శుక్రవారం మండల వ్యవసాయాధికారి బుంగా రాజు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అరవింద్ గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రం నుంచి ఏడు ఎకరాలకు సరిపోను వరి విత్తనాలు తెచ్చి సాగు చేయగా 45రోజులకే కంకులు, వచ్చి తల్లి, పిల్లకర్రలు ఈని కంకులు వస్తున్నాయని, రెండు రోజుల క్రితం తమకు వీడియో ద్వారా ఫిర్యాదు చేశాడని తెలిపారు. దీంతో వరిపైరును క్షేత్ర స్థాయిలో పరిశీలించగా వాస్తవం కాదని, ప్రస్తుతం వరిపైరు బాగానే ఉందన్నారు. వారం రోజులుగా నత్రజని ఎరువులు వాడుతూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటించడంతో ఎలాంటి సమస్య ఉండదని సూచించారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణాధికారి భవానీ, రైతులు అరవింద్, వెంకన్న పాల్గొన్నారు.

పెన్షనర్లకు హెల్త్‌కార్డులు అందజేయాలి



జన్మదినం జరుపుకుంటున్న రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న సంఘం నాయకులు

నేరేడుచర్ల : రాష్ట్రంలోని పెన్షనర్లందరికీ హెల్త్‌కార్డులు అందజేయాలని పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో పెన్షనర్ల పితామహుడు డీఎస్ నకార విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. హెల్త్ కార్డులు అమలుచేయకపోవడంతో రిటైర్డ్ ఉద్యోగులు లక్షలు వెచ్చించి వైద్యం చేయించుకోలేకపోతున్నారని అన్నారు. దీంతో అనేక మంది ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్త్‌కార్డులు అమలు చేస్తే నెలవారీగా తమ వేతనాల నుంచి ఒక శాతం విరాళంగా అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మార్చి 2వ వారంలో కోదాడలో రిటైర్డ్ ఉద్యోగులకు క్రీడలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంటు బెంచీలు ఏర్పాటు చేయనున్నామన్నారు. అనంతరం సీనియర్ పెన్షనర్లు నరజాల కృష్ణారావు, శకుంతల, చింతల మల్లయ్యలతో పాటు జనవరిలో జన్మించిన వారందరిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, చావా వీరభద్రారావు, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, పోతుగంటి సత్యనారాయణ, సుభాష్‌చంద్రబోస్, సుందరయ్య, జిలకర రామస్వామి, వీరారెడ్డి, కొప్పుల రంగారెడ్డి, బండి బుద్దారెడ్డి, పోరెడ్డి శ్రీరాంరెడ్డి, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కార్మికులపై పనిభారం పడకుండా చూడాలి



చర్చలో పాల్గొన్న యజమానులు, నాయకులు

హుజూర్‌నగర్ : రైస్‌మిల్లుల యాజమాన్యాలు కార్మికులపై పనిభారం పడకుండా చూడాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యూనియన్ గౌరవ అధ్యక్షుడు యరగాని నాగన్నగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో పార్‌బాయిల్డ్ రైస్‌మిల్ డ్రైవర్ల వేతన ఒప్పంద చర్చలు స్థానిక మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 8గంటల పని విధానాన్ని కొనసాగించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాలని, పీఎఫ్ ఈఎస్ఐ కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి నరసింహారావు, గెల్లి అప్పారావు, కార్మికుల పక్షాన టీఆర్ఎస్ కేవీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, టీఎన్‌టీయూసీ నాయకులు ఉపేందర్, శీలం శ్రీను, గురవయ్య, జానయ్య, సల్వాది సైదులు, పర్వతాలు, శీతల రోషపతి, వెంకన్న, యద్రయ్య పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌దే గెలుపు

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మాట్లాడుతున్న బొల్లం మల్లయ్యయాదవ్

మోతె : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక స్థానాల్లో గెలుస్తుందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాజకీయ స్వార్థప్రయోజనాలతో పార్టీ నుంచి బయటకు వెళ్లిన వారితో ఎలాంటి నష్టం లేదన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తల పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడంతోనే గుర్తింపు



హుజూర్‌నగర్ : హెచ్‌ఎం దంపతులను సన్మానిస్తున్న రిటైర్డ్ ఎంఈఓ, ఉపాధ్యాయులు



గరిడేపల్లి : వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ

హుజూర్‌నగర్ : ప్రజలకు సేవ చేయడంతోనే అధికారులకు గుర్తింపు లభిస్తుందని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ పోటు సూర్యనారాయణ ఉద్యోగ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ దంపతులను ఆయన సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, డీటీ కత్తుల రవీందర్, రాజేందర్‌రెడ్డి, నాగేందర్, షరీఫ్ పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెచ్‌ఎం పనిచేస్తున్న పరుచూరి జయవాణి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని స్థానికంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం జయవాణి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ దేవదానం, హెచ్‌ఎంలు పి.శ్రీనివాస్, బి.శ్రీనివాస్‌రెడ్డి, జయప్రద, ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, ప్రసాద్, శేషగిరి, జనార్దన్‌రెడ్డి, అన్వేష్, జగదీశ్వర్‌రెడ్డి, శేఖర్, విజయలక్ష్మి, అరుణ, సుజాత, శైలజ, మున్ని, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ సహజం

గరిడేపల్లి : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమని పీఏసీఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాయినిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విధులు నిర్వహిస్తున్న కేశగాని వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వెంకటేశ్వర్లు దంపతులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఈఓ కనకయ్య, సంఘం డైరెక్టర్లు మంగళగిరి కృష్ణ, చనగాని సాంబయ్య, బాణోతు సైతులు, జాల వీరస్వామి, కామళ్ల సుకన్య, బొల్లెపల్లి రామనాథం, వెంకటేశ్వర్లు, రజిత, పాలెల్లి అంజయ్య, సాయిలు, హరీష్, శ్రీను పాల్గొన్నారు.

పన్నులు వందశాతం వసూలు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



హుజూర్‌నగర్ : మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాంబాబు

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలో పన్నులు వంద శాతం వసూలు చేయాలని హుజూర్‌నగర్ మున్సిపల్ ప్రత్యేక అధికారి, జిల్లా అదనపు (రెవెన్యూ) కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2024–2025 ఆస్తి పన్ను, ఇంటి పన్ను, నీటి పన్ను, వాణిజ్య, వ్యాపార పన్ను (ట్రేడ్ లైసెన్స్)లు వంద శాతం వసూలు చేయాలని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ పథకానికి సంబంధించి మొత్తం దరఖాస్తులను ఆన్‌లైన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి వార్డులలో ప్రతిరోజూ ఉదయం పారిశుద్ధ్య పనులు చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ముఖ్యంగా వచ్చే వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, అందుకు తగ్గ ప్రణాళికలు ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఎస్ఐ అశోక్, ఏఈ వినోద్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి

నేరేడుచర్ల : ప్రజలకు అన్నిరకాల మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటి పన్నుల వసూలు, ఎల్ఆర్ఎస్‌తో పాటు పారిశుద్ధ్య వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూతన పాలక మండలి వచ్చేంత వరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. సమావేశంలో కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతంగా ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్



బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

మునగాల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఫోరం ఆఫ్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఇందులో భాగంగా పరీక్షపత్రాన్ని గూగుల్ ఫామ్‌లో స్థానిక మండల విద్యాధికారి పి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. పరీక్ష సమన్వయకర్త గోళ్లమూడి రమేష్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ మండల విద్యాధికారి ఓరుగంటి రవి పాల్గొని మాట్లాడారు. ఈ పోటీల్లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన నర్సింహ ప్రథమ బహుమతి సాధించగా, ద్వితీయ, తృతీయ స్థానాలలో మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల గణపవరం గ్రామానికి చెందిన విద్యార్థులు జి.నిఖిల్, షేక్ అన్వర్‌పాషా గెలుచుకున్నారు. మండల స్థాయిలో మొదటి మూడు స్థానాలను సాధించిన విద్యార్థులకు ఫిబ్రవరి 4న సూర్యాపేటలో జిల్లా స్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహించనున్నట్లు ఫిజికల్ సైన్స్ ఫోరం నిర్వాహకులు బీవీ రమేష్‌కుమార్ తెలిపారు.

సమస్య పరిష్కరించాలని వినతి

మునగాల : మండలంలోని రేపాల గ్రామపంచాయతీ పరిధిలో నాలుగు రోజులుగా తాగునీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి ఎర్ర వెంకటేశ్వర్లు మాట్లాడారు. వినతిపత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు జానయ్య, తుమ్మ సతీష్, వెంకటేశ్వర్లు, నాగరాజు, సాయి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో సహస్రనామ కుంకుమార్చన



కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో సహస్రనామ కుంకుమార్చన కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, మంగళశాసనం, సహస్రనామ కుంకుమార్చనలు, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎంవీఐ జిలానీ, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

కోదాడరూరల్ : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంవీఐ ఎస్‌కె.జిలానీ, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని తమ్మరలో గల ఎంవీఐ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా వాహనదారులకు అవగాహన కలిగించి మాట్లాడారు. నంబర్ ప్లేట్ లేకుండా, మద్యం తాగి, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిబ్బంది, వాహనదారులు ఉన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న బట్టు మధు

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో భౌతికశాస్త్ర ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల హెచ్‌ఎం బట్టు మధు, మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణరెడ్డి బహుమతులు అందజేశారు. అదే విధంగా మండలంలోని పదోతరగతి చదువుతున్న 250మంది విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల జీఎంలు దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్, ఎం.సైదులు, వై.కృష్ణయ్య, కొండయ్య, మాధవి, భానుమతి, రషీద్‌ఖాన్, నారాయణమ్మ, శ్రీనివాస్‌రావు, శ్యాంసుందర్, విజయ్ పాల్గొన్నారు.

శ్రీవాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవం



హుజూర్‌నగర్ : శోభాయాత్రలో మహిళల కోలాట ప్రదర్శన

హుజూర్‌నగర్ : పట్టణంలో ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో అమ్మవారి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వాసవీ కన్యకా పరమేశ్వరి భవనంలో అమ్మవారికి కుంకుమార్చన, పూర్ణాహుతి ప్రత్యేక పూజలు చేశారు. శోభాయాత్రలో మహిళల కోలాట నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆయా కమిటీల నాయకులు వి.నరసింహారావు, పి.నరసింహారావు టి.శేఖర్, కె.పాపారావు, వి.వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, ఝాన్సీరాణి, ప్రవళిక, లీల, వెంకటేశ్వర్లు, అయ్యప్ప, నాగేశ్వరరావు, రామారావు, లక్ష్మణ రావు, శ్రీను, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక కనకదుర్గా దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కనకదుర్గ ఆలయంలో శ్రీలలితాసహస్రనామపారాయణం, పంచామృతాభిషేకం, కుంకుమపూజ, గోపూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీరాములు, నాగభూషణం, సత్యనారాయణ, సంధ్యారాణి, భూలక్ష్మి, శ్యామల, స్వాతి, పద్మావతి పాల్గొన్నారు.



నేరేడుచర్ల : కుంకుమార్చన చేస్తున్న మహిళలు



మఠంపల్లిలో ఆర్యవైశ్యుల ర్యాలీ..

నేరేడుచర్ల : మండల కేంద్రంలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో శుక్రవారం వాసవీ మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వాసవీ మాతకు సారె, చీర సమర్పించి ప్రత్యేకంగా అభిషేకాలు, పారాయణం, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జిల్లా పీఆర్ఓ గరిణే అరుణకుమారి, వీరవల్లి శ్రీలత, అమ్మకు గౌరవం జిల్లా ఇన్‌చార్జ్ కందిబండ శ్రీనివాస్‌రావు, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీప్రసన్న, వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి ఐతా సుమంత్, కోశాధికారి చెరుకు కవిత, సభ్యులు జూలూరి అశోక్, శ్రీను, మాశెట్టి సైదయ్య, చందా కిషన్, సంధ్య, ధనలక్ష్మి, ఇందిరా, రాజ్యలక్ష్మి, రోజా, మాధవి, నర్మద, శైలజ, పద్మ తదితరులున్నారు.

సాయినాథుడి విగ్రహ ప్రతిష్ఠ

మునగాల : మండల కేంద్రం శివారులో గల అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో శుక్రవారం శ్రీషిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు, పురోహితులు, నిర్వాహకులు హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మున్సిపల్ అధికారులకు వినతి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు అంబళ్ల నరేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొండ హరీష్, గుండా గోపి, నాగేంద్రచారి, పురాణం గోపి, విజయ్, రవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

చిలుకూరు : మండల పరిధిలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై పోలీస్ కళాజాత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాంబాబు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో షీటీం ఏఎస్ఐ కృష్ణమూర్తి, హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పోలీస్, కళాజాత సిబ్బంది పాల్గొన్నారు.